ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ నవంబరునెల 2-వ తేదీ, ఆదివారము

కథానిక

దైవోపహతుడు

శ్రీ కె. కె. సుబ్రహ్మణ్యం

ఎంతో ఆసురతతో ఎదురు చూస్తూ ఉండిన జీతాలు వచ్చేశాయి వెంకటేశం తనజీతం నూర్రూపాయలు తీసుకొని జేబులో పెట్టుకొన్నాడే గాని తర్వాతి కార్యక్రమం తోచక మనస్సు చీకాకై పోయింది దాదాపు పదిహేనేండ్లుగా సల్లెటూరి బడిపంతులుగా పనిచేస్తున్నాడతను ఇంతవరకు వచ్చే స్వల్ప జీతంతోనే ఏదో ఒకమాదిరి కాలం వెళ్లబుచ్చుతూ ఒక ళ్లకు అప్పుపడకుండా నెట్టుకొని వచ్చాడు. మంచివాడని, తెలివిగలవాడని, నమ్మకస్థుడని పేరు కూడా సంపాదించుకొన్నాడు

కాని రానురాను తిండిగింజలు మొదలు సమస్త పదార్థాల ధరలూ విపరీతంగా పెరిగిపోవడంతో అతని జీవితం తారుమారైంది. అప్పటికీ తన కున్న మంచిపేరునుబట్టి కొంతకాలంగా రూపాయ యియ్యవలసినవారికి అర్ధ, అర్థయియ్యవలసినవారికి పావలా, యీ ప్రకారం యిస్తూ, "పై జీతంలో మీ బాకీ పూర్తిగా చెల్లిస్తా"నని అందరికీ వాగ్దానాలు చేస్తూ వచ్చాడు. ఇప్పుడు లెక్కచూచుకొంటే కనీసం నూటయాభై రూపాయలైనా ఉంటేనే గాని అందరి బాకీలు కొంతవరకైనా తీర్చేటు కనపడడం లేదు ఇంతకూ దగ్గర ఉన్నది నూర్రూపాయలే కదా? అప్పులవాండ్లకు ఎవరికి ఎంతయివ్వాలో, ఏం సమాధానం చెప్పాలో ఏమీ తోచడంలేదు. జీతం వచ్చిన సంగతి భార్యకుకూడా చెప్పకుండా, బడినుంచి రావడంతోటే మంచం వాల్చుకొనిపండుకొని దీర్ఘాలోచనలో మునిగిపోయాడు.

వెంకటేశానికి యీ ప్రకారంఆలోచించుకుంటూపండుకోవడంఅలవాటే. గనుక అతనిభార్య అతనిసంగతి ఏమీ పట్టించుకోకుండా తన పనులు చేసుకొంటూ ఉన్నది. రాత్రి ఏడుగంటలైంది. వెంకటేశానికి యిదేమీ పట్టినట్టేలేదు ఇంతలోనే "ఏమండీ పంతులుగారూ, జీతాలు వచ్చాయటగా" అంటూ ప్రత్యక్షమయ్యాడు వెంకటేశానికి వస్తువులు అప్పిచ్చే శెట్టిగారు. ఉన్నట్లుండి శెట్టిగారి రాపుగొంతు వినపడేటప్పటికి త్రుళ్ళిపడిలేచికూర్చున్నాడు వెంకటేశం ఈ శెట్టి లోందరచూచి అరికాలిమంట నెత్తికెక్కింది కాని కోపం పైకి రానీయకుండా మహా వినయంతో "శెట్టిగారూ, జీతం యింతకుముందే తీసుకున్నా ఈవేళ ఎటూ ప్రొద్దుపోయింది గనుక రేపు ఉదయాన్నే మీ దగ్గరకువచ్చి లెక్క చూచుకొని మీ బాకీ యావత్తూ పూర్తిగా యిచ్చి వేద్దామనిఅనుకుంటూ ఉన్నాను ఇంతలో మీరే వచ్చేశారు. ఈపూట కొద్ది ఓపికపట్టారంటే ఉదయాన్నే మీ సొమ్ము మీకు చెల్లించి వేస్తాను" అన్నాడు

"రేపు తప్పక బాకీ పూర్తిగా తీర్చివేయాలండోయ్ బాకీ చాలా పెరిగిపోయింది. మళ్లీ కొరతఉంచితే మర్యాదగా ఉండదు బాబూ" అని వెళ్లిపోయాడు శెట్టి.

"జీతం పుచ్చుకొని నాతో చెప్పలేకపోయారేమీ" అంటూ దగ్గరకువచ్చింది వెంకటేశం ధర్మపత్ని — వెంకటేశం జవాబు చెప్పలేదు

"ఏమండోయ్ మిమ్మల్నే అడగటం కట్టుకొన్నదేచీర బండమీద దేచీర అన్నట్లు నన్ను ఎంతకాలం యీ రెండు పాతచీరలతో అవస్థపడమంటారు బాకీలు తీర్చండి, లేకుంటే పూరకుండండి నాకుమాత్రం ఈసారి చీరకొని యియ్యవలసిందే లేకుంటే.

"అబ్బ, చాలించు నీవారం" అని విసుక్కున్నాడు వెంకటేశం.

"సరే చూస్తానుగా" అంటూ లోపలికి పోయింది దతనిభార్య

"బాబాయ్! ఈవేళ జీతాలొస్తాయంటివే వచ్చాయా" అంటూ వచ్చి ప్రక్కన కూర్చున్నాడు కుమారుడు గోపాల్.

"దేనికి?"

"మరి నాకు అట్లాసు, రంగులపెట్టె, హిందీ పుస్తకము..

"అబ్బబ్బ! ఇక చాలించి లేచిపో అవతలికి ఎప్పుడూ యీ వెధవేడ్పుతోనే సరిపోతూవుంది. ఎక్కడిదబ్బా నీ పుస్తకాలకు చాలడంలేదు నీవు దేవటినుంచి బడికి పోనేవద్దు నీవు మహాచదివి ఉద్ధరించకపోలేమానేవులే" అని కసరి కొట్టాడు

పాపం కుర్రాడు మరి మాట్లాడలేక కండ్లనీరు పెట్టుకొంటూ లేచిపోయాడు

వెంకటేశం తనచుట్టూ సమ్రపసుఖాలతో నిలయతాండవం చేస్తున్న దారిద్ర్య పిశాచపు బారినుండి తప్పించుకోవడం ఏలాగా అని ఆలోచిస్తూనే ఉన్నాడు. నీతిపథాన్ని తప్పితేనే గాని అది సాధ్యమయ్యేటట్లు కనపడడంలేదు జాతియొక్క భవితవ్యాన్ని తీర్చి దిద్దవలసిన తాను వక్రమార్గాన్ని అనుసరించడం భావ్యంకాదని అతనికి తెలుసు. కాని గత్యంతరం లేనప్పుడు ఏంచేయాలి?

తన దగ్గర ఉన్న యాభైరూపాయలు అప్పులు తీర్చడానికి ఎటూ చాలవు కొద్దికొద్దిగా యిచ్చినా ప్రయోజనంలేదు పూర్తిగా యిస్తేనేగాని పరపతి పుట్టదు పూర్తిగా యియ్యడానికి వీలులేనప్పుడు అసలు యియ్యకుండా నేవుంటే ఈ డబ్బు దగ్గరవుంచుకొని కొంతకాలం జీవించవచ్చుగదా! ఇప్పుడు ఆ ఉపాయంచూడాలి

భార్య పిలువగానే లేచి భోంచేసి, యాభైరూపాయలూ భార్య చూస్తుండగా లెక్కపెట్ట బీరువాలో పెట్టి తాళం వేసి, తాళాలు జేబులో వేసుకొని పోయి పండుకొన్నాడు. తర్వాత యింటిలోని వారందరూ కూడ భోజనాలు చేసి పండుకొని నిద్రపోయారు పాపం వెంకటేశానికి మాత్రం నిద్రరాలేదు రాత్రి ఒంటిగంటకు లేచి బీరువా తెరచి పైకం తీసి ఒకచోట దాచిపెట్టేశాడు దీపం ఆర్పివేసి, వంటయింటిలోనికి పోయి ఆ యింటికి వున్న కొయ్య కమ్ముల కిటికీలోని రెండు కొయ్యకమ్ములను మెల్లగా విరిచివేశాడు. అవి తేలికైనవి నాటివి గనుక అట్లే శ్రమలేకుండా సులభంగా విరిగిపోయాయి. తర్వాత చెంబులతప్పేలాలు గలగలా క్రిందపడవేసి చక్కా యింటికి వచ్చి "దొంగ, దొంగ" అని కేకలు వేశాడు ఆ కేకలకు వెంకటేశం భార్య, పిల్లలు కలవరపోయి ఊరు దద్దరిల్లిపోయేటట్లు గావు కేకలు పెట్టడంలో వీధిలోని వారంతా మేలుకొని కట్టెలు తీసికొని పరుగెత్తుకొని వచ్చారు లాంతర్ల వెలుతురులో యింటిలోపల చైరా దొంగకోసం వెదకినారు దొంగజాడ లేదు వంటయింటి కిటికీ కమ్ములు విరిగి ఉన్నందున ఆ దారిని యింటిలో ప్రవేశించి ఈ పనిని నిర్ధారణ చేశారు. ఇంటిలోని వస్తువులన్నీ ఉన్నాయి కాని బీరువా తెలుపులు మాత్రం తెరచి ఉన్నవి. బీరువాలోని ఎమైనా పోయాయేమో చూడమని అందరూ అంటూండగానే వెంకటేశం అన్ని అరలూ పరీక్షించి "అన్నీ ఉన్నాయండీ ఒక్కటేమాత్రం కనపడడంలేదు" అన్నాడు

"ఏమిటది?" అన్నారు అక్కడ చేరిన వారంతా ఏకకంఠంతో,

"నిన్న సాయంకాలం వచ్చిన నా జీతం యాభైరూపాయలు"

అనగానే వెంకటేశం భార్య పెద్ద పెట్టున ఏడ్పు ప్రారంభించింది

అయ్యోపాపం ఈ కరువుకాలంలో ఆ జీతం కాస్తా దొంగలముఖాన పెట్టుకొన్నారా? అని అక్కడచేరిన వారంతా దొంగలను కాసేపు తిట్టి వెంకటేశాన్ని ఓదార్చి ఎవరిదారినివారు పోయారు.

తెల్లవారేటప్పటికి యీ వార్త ఊరంతా ప్రాకింది వెంకటేశం బాకీదార్లంతా వచ్చారు. కాని డబ్బుకోసం కష్టపెట్టి చేయడానికి వారికి నోరు ఆడలేదు వెంకటేశం భార్య ఏడ్పులు, వెంకటేశం దీనవదనం చూచేటప్పటికి వారికి అతనిమీద జాలికలిగింది వెంకటేశాన్ని ఓదార్చి, "పంతులూ దిగులు పడవద్దు మా బాకీలు వచ్చేనెలలో తీర్చుదువు గానీలే" అని ధైర్యంచెప్పి ఎవరిపాటికి వారు వెళ్ళిపోయారు

తన పాచిక యింతవరకు చక్కగానే పారిందని వెంకటేశం లోలోన సంతోషించాడు గత్యంతరం లేక యీ నాటక మాడినాడేగాని అతను యిదివరకెప్పుడూ యిట్టి కుతంత్రాలు పన్నిన వాడుకాడు అసలు అట్టి తలపులు అతనికి లేనేలేవు అందుచేత యిప్పుడు తాను చేసిన పనికి పర్యవసానం ఏలాగుంటుందో, ఎట్టి ప్రతిఫలం లభిస్తుందో అని అతని మనస్సులో పీచు పీచు మంటూనే ఉన్నది

ఆడిమనిషి నోటిలోమాట దాగదనీ, పైనా తానే పనిచేసినట్లు తెలిస్తే తన మీద యిప్పటివరకూ ఉన్న గౌరవం బహుశా తగ్గిపోవచ్చునని భావించి ఈ విషయాన్ని తన భార్యతో చెప్పకుండా ఉండడానికే నిశ్చయించుకొన్నాడు పది, పదిహేను దినములు గడచిన తరవాత ఎవరో స్నేహితుడు మనియార్డరు చేశాడని చెప్పి ఆ పైకం ఆమెచేతికే యిస్తే సరిపోతుందనుకొన్నాడు. అయితే అంతవరకు ఆ పైకాన్ని దాచేదెక్కడ ఇంటిలోని అన్ని ప్రదేశాలు అతని భార్యకు తెలిసినవే ఎక్కడ దాచినా ఎప్పుడో ఒకసారి ఆ మె చేతికి చిక్కితీరుతుంది మరి ఎక్కడ ఉంచాలి తన దగ్గరనే ఉంచుకోవడమనేది ఏమంత సులభమైన విషయంగా తోచలేదు ఆలోచించగా ఆలోచించగా అతనికి ఒక చక్కని ఉపాయంతోచింది

పిలవనారు బడికి పోయియున్నాడు ఇంటావిడ ఏదో పనిమీద పొరిగింటావిడ దగ్గరకు పోయిఉన్నది వెంకటేశం గుడ్డలపెట్టె తెరచారు. అందులో పాలవ్రేచిరిగిపోయిన గుడ్డలన్నీ అడుగున ఉన్నాయి. వాటిలోంచి బాగా చిరిగిపోయి ఎందుకూ పనికిరాకుండా ఉన్న తనదే ఒక చొక్కాను తీసి తన దగ్గర అంతవరకూ ఉన్న పైకం యాభైరూపాయలు, ఆ చొక్కా పక్కదిబుజానికి ఉంచి, దానిని పెట్టెలో అట్టడుగున ఉంచి దాని మీద తక్కిన గుడ్డలన్నీ ఎప్పటిలాగేఉంచేశారు ఇక ఆ పైకంసంగతి బ్రహ్మదేవుడికి కూడా తెలియడానికి వీలులేదు వెంకటేశానికి తలమీద బరువును దింపినట్లయింది

(8 వ పేజి చూడుడు)



చిట్టడవీపాదలూ చిన్నారిలతలూ పెనవేసుకున్న పర్వతారణ్య సీమ నడుమగా శిల్పకళల వజ్రవేటిక దేవఘర్ దేవాలయం.

దేవఘర్ దేవాలయం

ఝాన్సీ సంస్థానంలో లలితపూర్‌కు 19 మైళ్ల దూరంలో ఒక సుందరమైనవనసీమవుంది ఇక్కడ చేత్వానది వింధ్యపర్వతాలమధ్యనుంచి చొచ్చుకుని ఒక సన్నటిలోయలోనుండా ప్రవహించి, అటుపైని గంభీరంగా ఒక పెద్దవంపు తిరిగి వలయంగా ప్రవహిస్తుంది నదికి కొండకూ మధ్య ఒక విశాలమైన ప్రదేశం. ఈ వనప్రదేశానికి మధ్యగా శిల్పకళ తులదూగుతున్న ఒక ప్రాచీన దేవాలయం

చుట్టూకొండలూ మధ్య చిట్టడవి, ఆ అడవికి మధ్యగా దేవాలయం; ఎంతో చిద్విలాసమైన దృశ్యం. ఈ నాడు ఈ దేవాలయం చుట్టూ చిట్టడవి వ్యాపించిపోయి నిర్జనప్రదేశంగా వుందిగాని, ప్రాచీనకాలంలో ఇది అనేక రహదారులు కలిసే కూడలిగా వుండేది లోతి గుప్తరాజుల కాలంలో అంటే యిప్పటికి 1400 సంవత్సరాలకు పూర్వం ఈ ప్రదేశం యెంతో మహోన్నతిదశే ననుభవించింది దేవఘర్ నుంచి ఉత్తరదిశగా పాన్‌పయాకు రహదారివుండేది అలాగే దక్షిణానసాంచీ ఉజ్జయినీలకు రహదారివుండేది ఇటు ఉదయగిరి మీదుగా సాంచీవరకూ మరొక రహదారివుండేది ఆ రహదారి ఉజ్జయినీవరకూ వెళ్లేది తిరికౌన్‌పూర్ అలహాబాద్, కాశీలను కలుపుకుని వేరె ఒక రహదారి వుండేది.

భారత ప్రభుత్వ పురాతత్వశాఖవారు ఈ దేవాలయాన్ని చాలాకాలంక్రితమే కనుగొన్నారు 1880 లో జనరల్ కన్నింగ్‌హామ్ ఈ దేవాలయం విషయం తన నివేదికలో పేర్కొన్నారు 1899 లో లలితపూర్ జిల్లా ప్రాచీన శిల్పాలనుసరించి వ్రాస్తూ పి. సి ముఖర్జీ ఈ దేవాలయం సంగతి వ్రాశారు. అనంతరం దయారామ్‌గారు మీటవేసిపోయిన మూలమట్టాన్ని త్రవ్వించి బాగు చేయించారు ఇటీవల ఈ దేవాలయాన్ని పీలైనంతవరకు మరమ్మతు చేయించి చెడిపోకుండా కాపాడుతున్నారు

ఈ దేవాలయంలోని శిల్పాలన్నీ శిథిలమై దేవాలయం ఆవరణలో చెల్లాచెదరుగా పడివుండేవి వాటి నన్నిటినీ యేరించి జాగ్రత్తగా భద్రపరిచారు వీటిని రక్షించటానికి, దేవాలయానికి తూర్పువేపున ప్రత్యేకంగా ఒక భవంతిని నిర్మాణంచేసిదాల్లో వుంచారు వీటిలో ప్రధానమైన శిల్ప ఖండాలకు, బిరుదులతో సహా చీటీలు అంటించి వుంచారు.

దేవాలయ ప్రత్యేకత

మామూలుగా ఉత్తర హిందూస్థానంలోని దేవాలయాలన్నీ శిఖరశిల్ప సాంప్రదాయానికి లేదా నగర సాంప్రదాయానికి చెందినవి. దక్షిణాది దేవాలయాలు విమాన శిల్ప సాంప్రదాయానికి చెందినవి. ఈ నాగర ద్రావిడ సాంప్రదాయాలు ఇలా వైభవంగా రూపొందటానికి ఆరంభ మౌతున్న ప్రారంభ దశలో, అంటే 6 వ శతాబ్దిలో ఈ దేవాలయం నిర్మించి బడ్డది ఇంతవరకు ఉత్తర భారతంలో బయల్పడిన శిఖర దేవాలయాలన్నిటిలోను ఇది అతి ప్రాచీనమైన దేవాలయం

ఈ దేవాలయ శిఖరం యొక్క పైభాగం వందల సంవత్సరం క్రితమే నాశనమైపోయింది సాంచీ మొదలైన దేవాలయాలలో కనుపించుతున్న డాబాలలాంటి బల్లపరుపు దద్దాలను రద్దుచేసి, గుప్తరాజులు ప్రారంభించిన శిఖర సాంప్రదాయానికి ఈ దేవాలయ నిర్మాణం అంకురారోపణ

ఈ విషయం యిలా వుండగా రాతిలో కండరించిన శిల్ప సంపదలకు ఈ దేవాలయం ఒక రత్నాల పేటికలా వుంది మహావిష్ణువు యొక్క దశావతార గాథలను శిల్పులు ఈఆలయంలో సంపూర్ణంగా రాతిలో తీర్చివేసినట్లుతోస్తున్నది రామకృష్ణావతార గాథలకు సంబంధించిన అనేక శిల్ప ఖండాలను శిథిలాలలో నుంచి తీసి భద్రపరిచారు ఇవి గుప్తరాజులు స్వర్ణయుగం నాటి అమూల్య శిల్ప సంపదలు లతానుల్మ శిల్పాల చిద్విలాసం ముచ్చటగొలిపేదిగా వుంది.



గుప్తరాజుల స్వర్ణయుగమునాటి శిల్పచాతుర్యమునకు చరిత్రపుటగా మిగిలియున్న దేవాలయ ముఖద్వారతోరణం

దేవాలయ శిథిలాలలో లభించిన కళాఖండం – "దేవకీ వసుదేవులు" గోకులానికి తీసుకొని పోవటానికి దేవకి శ్రీ కృష్ణుని వసుదేవునకు అప్పగించుతున్నది. దేవాలయ శిథిలాలలో లభించిన దేవకీ వసుదేవులు.



ఖ్యాతి గ్రామములోని కేశవస్వామి

తూర్పుగోదావరిజిల్లా ర్యాలిగ్రామమండలి మూలవిరాట్టు ప్రాచీనాంధ్ర శిల్పకళకు నైదర్శనమైన చాటు కళాయూర్తులలో నొకటి సుమారు 6 అడుగుల ఎత్తు, ఆరుప్రక్కల దేవిమూర్తులు, దేహార్ధ్వభాగమునుపైన మలచబడ్డ లతాదికములన్నీ ఒకశిలలో చక్కబడినవి. శిల, సాలిగ్రామశిల. విగ్రహం నుంతియూ, పన్నీరు జలరు పనిరేనరుతో గంధరింపబడినది చేతివ్రేళ్లపై రక్తనాళములు చిహ్నములు కూడా కన్పడునంతటి సున్నితముగా విగ్రహం చెక్కబడినది

మరొక విశేషత, విగ్రహముముందు చూచిన పురుషాకృతి, వెనుకనుంచి చూచిన, సౌందర్యరాశియైన స్త్రీ రూపము సుందరముగా మలచబడి వేణభరము, చీరకట్టు, ఆభరణములు సాగసు ఉట్టిపడుచు, రాతిలో సహజముగా దాగున్న పుట్టుమచ్చ. ఇట్టిది పద్మనాభస్త్రీకుంగుసని చెప్పగలరు శ్రీ మహావిష్ణువు జగన్మోహినీ అవతారమూర్తియని స్థానికులు చెప్పుచున్నారు

మరొక విచిత్రము. విగ్రహంపు పాదములు మధ్యనున్న చిన్న గుంటలో అన్ని వేళలా జలమూరుచుండును అది శ్రీ మహావిష్ణు పాదోద్భవమైన గంగయని స్థల పురాణము కేవకేళి పుల అలయములు ఒకదానొకటి ఎదురుగా గ్రామంనుజవీధి రెండుచివరలాయున్న కొలదిగ్రామములో నిదియొకటి.

ఈవిధముగా విగ్రహమునకు ముందు పురుషాకృతి వెనుక స్త్రీ రూపము యుండుటను కొరగాము గల పురాణమిట్లు చెప్పబడున్నది. దేవదానవుల కమ్రుతము పంచుటకు జగన్మోహినీ అవతారమత్తిన విష్ణుని, నిజమైన స్త్రీ గాథ మించి, శివుడు కామమోహితుడై వెంటబడగా కొంతదూరము వెంట పరుగిడ నిచ్చి, విష్ణువు ఆగి వెనుకకు దిరిగి నిజరూపము కన్పర్చినట. అంటే శివుడు సిగ్గుపడిపోయి, ఉన్నట్లు శిలారూపము దాల్చినట విష్ణువు వట్లే అయ్యినట ఇదే మరి పనితనమగల సాలిగ్రామ శిలావిగ్రహము మరొకటి తిరుమాకూరు రాజ్యములోని దొక దేవాలయములోనున్నది గీగిబట్ట, ఆంధ్రశిల్పులు దక్షిణాపథములో తమ కళా నైపుణ్యపు ప్రతిష్ఠించిన్నట్లు తమ వచనున్నది.

సజ్జనగోష్ఠి

పలక

శ్రీ రావికొండలరావు

[మోహన్ అనే అబ్బాయి పుస్తకాలూ పలకా పుచ్చుకుని బడికి పోతున్నాడు. ఆ పోవటంలో కాలు రాయికి తగిలి జారాడు పలకా పుస్తకాలూ కింద పడినయ్ కాని పలక పగిలిపోలేదు ఇంతలోనే ఎదురుగా శేఖరం అనే అబ్బాయి ఆత్రుతగా వొచ్చి కేకలు పెట్టాడు]

శేఖ అరెరెరే పాపం లేలే

మోహ. (దులుపుకుంటూ లేచి పుస్తకాలూ పలకా తీసుకున్నాడు)

శేఖ. అర్రే పాపం ఎట్లా పడ్డావ్? రాయి తగిలా?

మోహ. ఆఁ—

శేఖ వెధవరాయి. ఎంతమందిని ఇట్లా పడుగోరుచున్నదో ఎరుగుదువా? నన్నూ వోసారి బోల్తాకొట్టించింది

మోహ ఎప్పుడూ?

శేఖ ఈమధ్యే బజారునుంచి నెయ్యి తీసుకొస్తున్నాను నీపాలాలే పోయించి. ఇక్కడికరాగానే పడ్డాను నేపా పలక్కలూ నెక్కలూ అయిపోయింది నెయ్యుంతా కిందపడి వొకటే ప్రవాహం!

మోహ అయ్యో! మీవాళ్లు లోప్పలేదా?

శేఖ: కోప్పడటం అంటే ఇట్లాగూ అట్లాగూనా? చంపేశారు అందులో మానాన్నగారున్నారే ఆయన మరీ సింహం చావబాదేశారనుకో

మోహ పాపం! మా నాన్నగారూ అంతే ఇదా కోపంవస్తే చాలు చేతకొమ్ముకూ చూడకుండా అదేమోత!

శేఖ. అదేం ఖర్మమోగాని అందరి నాన్నగార్లకీ బాధ్యత పిల్లలమీదముంటే! పోనీలే నీ పలక పగిలిపోలేదు

మోహ పగలకుండా కాపుకొన్నాగా

శేఖ. నీకుతెలేదల్లేవుంది కాపుకున్న ఒక్కొక్కప్పుడు పగిలిపోతునే వుంటాయి

మోహ. ఆ ఫర్వాలేదు ఇవతలివాడు జాగ్రత్తగావుంటే ఏంకాదు

శేఖ అదిసరేనయకో ఇప్పుడు నీ పలకేగాని పగిలిపోయివుంటే మా నాన్నగారు నిన్ను బ్రతకనిచ్చేవారా?

మోహ ఆ ఏముంది? వెంటనే కొత్తదికొనేస్తాను జేబులో డబ్బులున్నయ్

శేఖ అన్నా— వాటిని మన కంసెలు ఘనులు. 'కొత్తదెక్కడిదరా' అంటారు.

మోహ: మా నాన్నగారు అంత చూడర్లే—

శేఖ ఒకవేళ చూస్తే?

మోహ: చూసినా అడగరు

శేఖ. అహా— ఒకవేళ అడిగారే అనుకో.

మోహ అడిగరంటున్నానుగా— పలకవుందా లేదా అనే చూస్తారు గాని— అది కొత్తదా కాదా అని చూడరు

శేఖ: చూస్తారోయ్ తమ్ముడూ- నీకు తెలీదు

మోహ: మా నాన్నగారిసంగతి నీకు మహా తెలిసినట్లుంది నాకంటే

శేఖ ఆహా అందరిసంగతీ తెలుసు.

మోహ. అదితప్పు

శేఖ ఏది?

మోహ. నీకు తెలుసుననుకోవటం.

శేఖ తెలుసుననుకొంటే అనుకుంటున్నాను

మోహ. నీకుతెలీదు మా నాన్నగారిసంగతితప్ప ఎగతాళాళ్ళ విషయాలు నీకు తెలియవు

శేఖ: (గట్టిగా) నాకుతెలుసు!

మోహ. (ఇంకా గట్టిగా) నీకు తెలీదు

శేఖ తెలుసుంటూవుంటే 'తెలీదు' అని కేకవేస్తావేం?

మోహ నువ్వందుకు వేశావ్?

శేఖ. నాయిష్టం-

మోహ నీ ఇష్టం ఈ రోడ్డుమీద పనికిరాదు జాగర్త-

శేఖ ఈ రోడ్డు ఏదా?

మోహ ఆఁ-

శేఖ. మీ నాన్న కట్టించాడల్లే వుంది

మోహ నేనే కట్టించాను.

శేఖ ఏకేశావ్ గీకేశావ్

మోహ ఏకేశావ్ గీకేశావ్ అంటున్నావేం? జాగర్త-

(8 వ పేజి చూడుడు)

సైకిళ్ళ ప్రసిద్ధులు - పెద్ద బిళ్ళ

కాబట్టే ఇది మీకూ మీ ఇంటిల్లిపాదికీ మంచిది

కాంతి ఆసియా అంతటికూ ఒకే ఒక రకమైన, అత్యంతశోధనికమైన అఖండంగా ఉత్పత్తి చెయ్యగల యంత్రాగారంలో తయారు చెయ్యబడింది గనుకనే మేలైనది.

ఉత్పత్తిలో సాధించిన పొదుపరితనాన్ని మీ డబ్బుకు హెచ్చు సబ్బు రూపేణా మీకు అందజేయబడుతున్నది గనుకనే కాంతి ఒక్కటి యితర రకముల సబ్బుకంటే పెద్దది

కాంతి మనోహరమైన పరిమళం కూడా కలది. మీ చర్మాన్ని సుకుమారంగా, ఆహ్లాదకరంగా ఉంచుతుంది.

స్వస్తిక్ వారి

కాంతి

టాయిలెట్ సబ్బు

ఆరోగ్యవంతమైన చర్మానికి, యవ్వనపు కళకు, రాంగులకు

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, వాడాలా, బొంబాయి.

SOM-172.

జండు
ఓవోయుటోలిన్
(ZANDU OVOYUTOLIN)

స్త్రీల గర్భశిశు రోగములకు ప్రత్యేకమైనది. ఇది ముట్టుకుట నొప్పి, ఋతుస్రావము సరిగా రాకుండుట, అధికముగా కలుగుట, శ్వేతప్రదరము, గర్భస్రావము, గర్భవాతము, గర్భశయమునందు నొప్పిమున్నగువానిని పోగొట్టును.

ఇంగు ఎలెక్ట్రిక్, అశోక, అబ్బోగా, అనస్తా, వైబర్నా, శతావరి, లోద్ర, గులాంచ, గిజగోజా, అనునవి కలవు.

6 డోస్సులు రు 4—0—0

మంగళ పొడులలో, జండు కంపెనీ ఏజంట్లవద్దను దొరకును

సోల్ ఏజంట్సు
దామోదర్ అండ్ కో,
118, సైనియప్ప నాయక్ స్ట్రీట్,
మద్రాసు - 3

బ్రాంచ్ 10/94, పెయిక్ బజారు, విజయవాడ

"ZANDU"

గవర్నమెంటు ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు
మద్రాసు ఎలెక్ట్రిసిటి సిస్టమ్
జనరేషన్ సర్క్యులర్,

మద్రాసు చేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్ వద్ద ఒక "రిపేర్ హౌస్" కట్టుటకు 15-11-52 నేది మధ్యాహ్నం 3 గంటల వరకు మద్రాసు 12, చేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్ వద్దనున్న యం ఇ ఎస్ డివిజనల్ ఆఫీసులో సూపరింటెండింగ్ ఇంజినీరు (జనరేషన్) మద్రాసు ఎలెక్ట్రిసిటి సిస్టమ్ వారిచే సీలు వేసిన టెండర్లు అంగీకరింపబడును. సదరు సీల్డు టెండర్లపై "చేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషన్ వద్ద రిపేరి హౌస్ కట్టుటకు" అని వ్రాసి, టెండరు పేరు కూడా దానిపైనే తెలుపవలెను.

టెండరు, డిపార్టుమెంటు వారి షెడ్యూలులోనే ఉండవలెను. సదరు పారాలు, టెండరు నోటీసు- స్పెసిఫికేషన్లలోను, డ్రాయింగ్సు వగైరాలలో పూర్తిగా నున్న పెట్టు ఒకటికి రు 5/-లున్నూ, సీల్సు టాక్సున్నూ చెల్లించి, దరఖాస్తు చేసి సూపరింటెండింగు ఇంజనీరు జనరేషన్, మద్రాసు ఎలెక్ట్రిసిటి సిస్టమ్ పవర్ స్టేషన్, చేసిక్ బ్రిడ్జి, మద్రాసు-12, వారి ఆఫీసునుండి ఉదయము 11 నుండి మధ్యాహ్నము 3 గంటలవరకు ఆఫీసు పనిచేయు దినములలో పొందవచ్చును.

టెండరు నోటీసు, పరిమాణముల బిల్లు మాత్రము గల పెట్టు కావలసిన రు 1/-న్నీ, సీల్సు టాక్సున్నూ చెల్లించి పొందవచ్చును.

ఏ కారణము చూపకయే ఒకటిని గాని లేక అన్నీ టెండర్లను గాని నిరాకరించు హక్కు సూపరింటెండింగ్ ఇంజనీరు (జనరేషన్) మద్రాసు ఎలెక్ట్రిసిటి సిస్టమ్ వారిరిజర్వుచేసికొనియున్నారు.

ఏ. అర్. ఎన్. రావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
(జనరేషన్)
మద్రాసు ఎలెక్ట్రిసిటి సిస్టమ్
యం ఇ యస్ పవర్ స్టేషన్,
చేసిక్ బ్రిడ్జి, మద్రాసు-12

(బహిష్కృ) ఏ హెచ్చువుపలన అగి పోయినను నిరపాయమైన ఔషధి (వన రిని (గవర్నరు మెంటు రిజిస్తరు) వేసినచినదో ఒక్కరోజులో తిరిగి యథాప్రకారము మొదలుపెట్టును రు 7 0-0 వంతా పరోధమునకు పర్యాప్త తాత్కాలికము రూ 4/ ఎంకాలము రూ 7 8 0 వి పి అదనాలు 14

(ఒరుబీజము) ఏ వ్యక్తి కాయ వాపు లూర కాలు ఒరుబీజము వాతరోగము లి హెచ్ అయిర్ తో వెంటనే నివారింపబడును మొదటి బాడుట. వాపు వాపు క్రమమే పోవును రు 4 లోపికి మందు రూ 3

KAVIRAJ R N CHAKRAVARTY (A P)
BHAWANIPORE — CALCUTTA 25

స్టాకిస్టులు:- మెస్సర్సు మిల్లర్ అండ్ మిల్లర్ 157 బాద్వే మద్రాసు
ఏజంట్లు అప్పాఅండ్ కంపెనీ, మద్రాసు

Jos. Hom. Hall & Sons
PUJA CONCESSION
SEPTEMBER 1952



గ్రంథ సమీక్ష

ప్రపంచమనంగు ప్రకృతి సహాయములో స్వప్రతిభైన ప్రత్యేక వస్తుసముదాయముగాని మానవుడు సంస్కృతి కుల సహాయముతో నిర్మించిన విచిత్ర సముదాయములుగాని మార్పులు పొందకుండా శాశ్వతముగా అదియ పనులలో సేవయు నుండి పీల్దినుట నిర్వివాదాంశము. మార్పు పొందునుడు మార్పుల కిలవాటు బడినవుడు స్థితిమతి గలుగునంతవరకు మనుష్యులు కంగారు పడుచుండును. కష్టమని భావించుదుందును. ఐనను నిని యన్ని యు నిమిత్తములే.

ప్రస్తుతము మార్పును పొందనున్న వాటలో మన తెలుగు లిపి యొకటై యున్నది. మన లిపి సంస్కారసమస్య ఈ నేటి విషయము గాక సుమారు 50 సంవత్సరములకు పూర్వమే (1890) శంకరనారాయణగారు ప్రారంభించి

క్రీ శ 770 పూర్వపు తెలుగులిపి యింతవరకు మనకు దొరకలేదు అది అద్దంకి శాసనము దానిని జూచినచో తెలుగులిపి సంపూర్ణముగా సంస్కృతి నుండి ఏర్పడెనని తెలియుచున్నది తెలుగులిపి క్రీ శ 770 నుండి 500 ఎండ్లవరకు అనగా 1270 వరకు ఇప్పటి లిపితో చాలా భిన్నముగా యుండెను. ప్రతాపరుగ్రుని కాలములో కొంతవరకు ఇప్పటి రూపచిహ్నములుగా యుండెను. ఐనను యింకను కొన్ని ముఖ్యభేదములు శ్రీనాథుని కాలమందు కలిగెను లిపిలో మహాప్రాణులకు పొక్కిళ్లు లేవు అప్పకవి కాలమువరకు మహాప్రాణులకు పొక్కిళ్లు లేకుండెను పూర్వము పూర్ణానుస్వారము ( ) చుక్కగా యుండెను అదియు అక్షరము తలపై యుండుచుండెను అక్షరముల తలపై అడ్డగీటు మొదట యుండెడిది తర్వాతి అది సన్నగిల్లు చూపవచ్చెను శ్రీనాథుని కాలమందు అది స్పష్టమయ్యెను

అచ్చువేయబడిన తర్వాత మరికొంత మార్పు జరిగెను తెలుగులో మొట్ట మొదట 1801 సంవత్సరములో అచ్చు ప్రారంభ మయ్యెను

దక్షిణ ప్రాంతములో భాషను సృష్టించినను లిపిని నిర్మించవలసిన అవసరమంతగా లేకుండెను ఇతర ప్రాంతీయులు సంస్కృత లిపియను నాగరీలిపినే ఉపయోగించుచుండిరి మహారాష్ట్రులు గుర్జరవారు కొద్ది మార్పులతో వంగదేశస్థులు మొదలైనవారున్నారు కాని మన ఆంధ్రులు లిపి యనుకరణలో మాత్రము చాలా భేదములు గలిగించి ఎక్కువగా నాగరీ అక్షరములనే అనుకరించి కొన్నిటిని స్వతంత్రించిరి ఐనను తెలుగులిపి రెండు విషయములందు ప్రశంసనీయమై యున్నటు గాన్పించుచున్నది

మొదటి విషయము

అక్షరము లన్నియు సుందరముగా ముత్యముల వరుసవలె అనుపడును కోణములు గాని చక్కని గీట్లుగలిగినవిగా గాని లేవు అచ్చులుగూడా సుందరినివే వాటి రూపాంతరములు సహితము సుందరము లేహల్లులన్నియు సుందరినివే వాటిలోని సంయుక్తరూపములు మరియు రూపాంతరములుగూడా సుందరముగానే యుండును తెలుగులిపి పజ్జుకులు ఇతరలిపి పజ్జుకలకన్న సుస్వరూపములుగా గోచరించుచుండును

రెండవ విషయము

తెలుగులిపి దేవనాగర బ్రాహ్మీలిపి నుండి యేర్పడి యుండవలయును ఆ నాగరీ లిపిలో లేని విలక్షణమును పూర్వాంధ్రులు తెలుగు లిపికి కలిగించిరి వర్ణముల ఉచ్చారణలందును అచ్చులలో నాగరీ లిపి అచ్చులకు కొద్ది మార్పులు కలిగించి హ్రస్వదీర్ఘములను నిర్మించిరి అ ఆ ఇ ఈ ఉ ఊ రూపము లాత్మకైయుండి దీర్ఘమునకు ప్రక్కన గీటు గలదు ఉచ్చారణయందు ఒక మాత్ర వ్యత్యాసమేగలదు మిగలఅచ్చువర్ణములన్నియు యీ విధముగానే అ ఆ ఉచ్చారణయం దెంత భేదము లున్నవో వాటి రూపములయందు గూడ అంతే భేదములు గలిగియున్నవి నాగరీ లిపిలో ఈ అను అక్షరము అచ్చుల భాగములో విలక్షణము బొందియున్నది తెలుగులిపిలో గూడా "ఈ" కారము తప్ప తక్కిన అచ్చురూపములన్నియు ఉచ్చారణ క్రమానుసారముగా లిపుల క్రమరూపములు బడసియున్నవి

ఉ - అ ఆ ఉ ఊ ఋ ౠ ఌ ౡ మొదలైనవి తెలుగులిపి అచ్చులగూడా కొంతవరకు లక్షణము బొందియున్నవని జెప్పవచ్చును

నాగరీలిపి హలులును త్రుటి ఉచ్చారణమునబట్టి ఒక రూపమునిగాక భిన్న భిన్నరూపములనిగాగలవు పగవర్ణములు యంగుగూడ ఒకఅక్షరమైనను పాటి అక్షరములతో రూపొందనేదు అన్ని స్వరాంతములు తెలుగులిపిలో హల్లులు ఉచ్చారణానుసారముగా అక్షరములు గూడా గాది భేదములతో కొన్ని [illegible] లక్షణములనుండియున్నవి [illegible] ప్రాంతాలు మాత్రమే నాగరీకాలు [illegible] రూపములు [illegible] నాగరీలిపి [illegible] వారి సాహసము ప్రశంసనీయమే.

సింగరాపాలు రాష్ట్రానకవి శ్రేష్ఠ శ్వర కవినిగూర్చి చమత్కార చంద్రికను గూర్చి ప్రత్యేకముగా వ్రాయదగినది ఈతడు ప్రసిద్ధుడైన యాలంకారికుడు

పుట 493 శ్రీ కృష్ణదేవరాయలు: ఈ రచనకవి గూర్చి వ్రాసినదంతయు సంబద్ధము ఈతడు రచించిన జాంబవతీ కల్యాణమను నాటకమును గ్రంథకర్త నిరుగారు అందు సకలకళా పోషణ బిరుదము కృష్ణరాయనికి గలదని తెలిసిన పీఠిక వ్రాతలు ప్రాసియుండిరు జాంబవతీ కల్యాణములోని మొదటి రెండంకములు ముద్రితములైనది తెలియక "లిఖిత గ్రంథ పట్టిక చెప్పుచున్నది" యనుట శోచనీయము

పుట 505 రఘునాథ నాయకుడు ఈతడు రచించిన పారిజాతాపహరణము

సంస్కృత కృతి కాదు 'ప్రబంధ' మనుకూటయే దానిని వ్యక్తీకరించుచున్నది ముఖ్యము, "భారత సుధ, వాల్మీకి చరిత్రము, అచ్యుతేంద్రాభ్యుదయము, సరభ్యుదయము, రుక్మిణీ కృష్ణ వివాహము, రామాయణసార సంగ్రహము మొదలగు పుస్తకములు నిర్మించినట్లు తెలియవచ్చును" అని వ్రాయబడినది గ్రంథకర్త లీ కృతులన్నంటిని తప్పక పేర్కొని సంస్కృతమని భావించి యిందు చేర్చినట్లున్నది

(1) భారతసుధ - ఇది భారత సుధ కాదు - భరతసుధ సంగీతశాస్త్ర గ్రంథము

(2) వాల్మీకిచరిత్ర - ఇది తెలుగు ప్రబంధము - సంస్కృతము - రెండు సారులు ముద్రితి సైనది

(3) అచ్యుతేంద్రాభ్యుదయము కాగు - అచ్యుతాభ్యుదయము - ఇది తెలుగు ద్విపదకృతి

(4) నలాభ్యుదయము కాగు - నల చరిత్ర - ఇది తెలుగు ద్విపదకృతి

(5) రుక్మిణీకృష్ణ వివాహము యక్షగానము

పుట 533 వారణాసి ధర్మసుధి "ఇతని నరకాసుర విజయ వ్యాయోగము చిన్న కావ్యము" అనునే మో వ్యాయోగము చిన్న కావ్యమట! ఆంధ్ర దశరూపకర్తలను గ్రంథకర్తలే చెప్పదలుచురు ఇతడు 'కృష్ణ స్తుతి'ని రచించెనట అది కృష్ణుని గూర్చిన స్తుతి కాదు కృష్ణానదియొక్క స్తుతి కృష్ణస్తుతి - 'కృష్ణాయుష్టా' శ్లోకమును చూడుడు

పుట 566 కౌశల్య కవి సంస్కృత వసుచరిత్ర "తెలుగు వసుచరిత్ర స్వకౌలమందే యెంతటి గౌరవమునకుఁ బాత్రమయ్యెనో తెలియఁగలదు కాని సంస్కృత వసుచరిత్ర యెం దెణగిపోయినదో సంస్కృత వసుచరిత్ర యణగిపోలేదు తిరుపూరి పుస్తకకళాశాలలో నున్నది క్రీ శ 1916 నుండి పరిశోధకులకు తెలిసినది నేనుముద్రణభాగ్యమునందబోవుచున్నది

పుట 618 వృషింహకవి ఇతఁడు పైనూరి నివాసి హాలాస్య మహాత్మ్యమను తెలుగు కావ్య కృతి రచించిన యాంధ్రుఁడు. హాలాస్యమహాత్మ్యమును తెనుగునవ్రాసినవారు నృసింహకవిపోతకుడు పంజరాజు కాని వృషింహకవి కాదు యీకవులచరిత్ర(క్రమ పీ)

పుట 622 నెల్లూరి వీరరాఘవకవి ఇతఁడు తెలుఁగుకవి చరిత్రకెక్కినవాడు యాదవ రాఘవ పాండవీయ, వసుంధరా పరిణయకర్త వసుంధరా పరిణయములోని రామాయణమును రచించినట్లు చెప్పుకొన్నాడు

పుట 646 "ఘట్టేపల్లి కుమారస్వామిశాస్త్రి ఈ పురాణమును (పెన్న బసవ పురాణమును) తెలుగులో మొదట రచియించినవాడు విరూపాక్ష పండితుఁడు. తరువాతి నిర్మించినవాడు అత్తలూరి పాపయామాత్యుఁడు" విరూపాక్ష పండితుఁడు రచించినది తెనుగునకాదు, కన్నడభాషలో దీని రచనాకాలము 1584

ఇట్లు రూపలోయిన పొక్కులు: అన్నింటికన్న ముఖ్యముగా అభినవకాళిదాసబిరుదాంకితుఁడై, సమాసక సమావళిని రచించి, ఉద్దండ పండితకవియైన ఇడమింటి సర్వమంగళేశ్వర శాస్త్రిని గూర్చి యిందు లేకపోవుటకు గ్రంథకునకు తీరని కళంకము-ఇట్లే, కొక్కొండ వెంకటరత్నము చెల్లంకొండ రాఘవరాయకవి, ప్రయాగ వెంకటాద్రిభట్టు మున్నగువారి చరిత్రలిందు లేకపోవుట యంతకు మించినది

శాకుంతల విమర్శనము

గ్రంథకర్త: వండూరి బంగారయ్యగారు రాజమహేంద్రవరము వెల 5-0 0

(సర్వాపురము కళాశాల యాజమాన్యముగ ప్రకటితము)

'కాళిదాసు నాటకము రమ్యమ్ నాటకేషు శకుంతలా' అను నూక్తికిస్థానమైన శాకుంతల నాటకమును గూర్చి సవిమర్శక పరిశీలన యీ గ్రంథము ఈ గ్రంథమున (1) కాళిదాసుని నాటక రచనా పరిశీలనము (2) నిర్మాణశిల్పము (3) రసవిచారము (4) కాళిదాసుని శకుంతలా చిత్రణము (5) కాళిదాసుని దుష్యంతుడు (6) వాత్సల్యరసము, (7) వాత్సల్యచిత్రణ (8) ప్రకృతి కల్పనము (9) పదవిన్యాసము (10) శాకుంతలము శకుంతలలో పాత్రపోషణ అను శీర్షికలు గలవు. వీనిలో 2, 4, 5, 7, 8 అను నైదు వ్యాసములును భారతి పత్రికా ముఖమున పరిశోధకులకు పరిచితులు యున్నవి శాకుంతలమును గూర్చిన గ్రంథములు ప్రాచ్య పాశ్చాత్య వాఙ్మయము నెన్నో యున్నవి అట్టి హారలోని సారాంశములను గ్రహించి, నిశిత విమర్శన దృష్టితో నీ గ్రంథమును శ్రీ బంగారయ్యగారు రచియించి యున్నారు గ్రంథ రచయితలు ప్రమాణ పాటవము కూలంకషమైనది ఈ దాత్తమైనది గ్రంథము చివర సంస్కృత శ్లోకములు కనువాడము లీయబడినవి అవి ఆయాచోటుల నున్న నింక నెక్కువగ పాఠకులకు సౌకర్యముగ నుండెడిది అద్యతన కాలమున నెలసిన యుత్తమ విమర్శన గ్రంథములలో శాకుంతల విమర్శనము నకొక విశిష్ట స్థానము గలదు.

"కౌండిన్య"

మహాత్మా ఉపాసనీ బాబా

రచయిత శ్రీ శేషతీర్థస్వామి, ప్రకాశకులు సాగరగ్రంథమండలి, తెనాలి పుటలు 175 వెల, 1-8-0

షిర్డీమహర్షి సాయిబాబా అనుంగు శిష్యుడు, ఘోరమైన తపస్సు చేసి గురుకృపకు పాత్రుడై, తాను తరించి యితరులకు ముక్తిమార్గము చూపిన వారును అగు ఉపాసనీబాబా దివ్య జీవితచరిత్రను శ్రీ శేషతీర్థస్వాములు వారు ఈ గ్రంథములో వివరించుచున్నారు ముక్తిమార్గము పూలబాట కాదు ముంగలిత్రొక్కి అంచువంటిదని, ధీరులు మాత్రమే అమృతత్వమును యిచ్చగించి ఆ వృత్తిచక్షువులై ప్రత్యిగాత్మను పొందెదరని వేదము చెప్పుచున్నది ఇట్టిధీరులలో ఈ ఉపాసనీబాబా ఒకరు శ్రీ ఉపాసనీబాబా వివేకానందులవలె గురుకృపకు సంపూర్ణముగా పాత్రుడై, తాను తరించి సాయిబాబా అంతరము ఆయన సందేశమును దశదిశలావ్యాపింపజేసెను ఈ మహాత్ముని సాధనావిధానము, గురువు రక్షణలో అరిషడ్వర్గములను జయించుటకుఆయనచేసినకృషి కేవలముఆహ్లాదకరము మాత్రమేగాక, సాధకులకు మార్గదర్శకము గూడ అయివున్నది అంతర్యామియగు సాయిబాబా ఎల్లప్పుడూ ఉపాసనీబాబాను యెట్లు రక్షించుచుండెనో, సిద్ధిచేరిన తరువాత తన సర్వస్వము యిచ్చి, యెట్లు ముక్తుడగునో చక్కనిగ్రంథము సవిస్తరముగా తెలుపుచున్నది ఈ మహాత్ముని జీవితచరిత్రను ఆంధ్రులకు అర్పించిన శ్రీ శేషతీర్థస్వామి అభినందనీయులు 12 సంవత్సరముల క్రిందట యవ్వనోత్సాహంలో శ్రీ బి వి నరసింహస్వామిగారి 'నేజ్ ఆఫ్ సంగారి' అను గ్రంథమును అనుకరించి వ్రాసిన పుస్తకము ఇప్పటికైనను యిది ప్రకటితే మనుట ముదావహము మొదటి భాగంలో కొన్ని వాక్యములను, పదములను సంస్కరించిన యెడల గ్రంథ శోభ యినుమడించెడి ఈ దివ్యచరిత్ర భక్తులఆదరణకు పాత్రమగునని ఎఱ్ఱిపించుచున్నాము

షిర్డీమహర్షి (The Saint of Shirdi)

రచన శ్రీమతి మణిసాహుకార్, హింద్ కితాబ్స్ లిమిటెడ్, బొంబాయి. పుటలు 61 వెల రూ 2-8-0

ఆంధ్రదేశమున సాయిభక్తి పెంపొందుచున్నది 60 సంవత్సరముల పాటు షిర్డీలో స్థావరమేర్పరచుకొని, తమ మహిమలవల్ల అసంఖ్యాకుల భక్తుల నాకర్షించి వారికి సంపదలు మాత్రమే గాక, ముక్తిమార్గము జూపిన అవతారమూర్తి సాయి సచ్చరిత్రము ఆంధ్రుల నాకర్షించుటలో ఆశ్చర్యమేమియు లేదు ఆంధ్రులు నేపులు షిర్డీవల్లి ఆయన లీలలను స్వయంగా చూచి ఆయన పుపదేశము పొందినట్లు సాయిచరిత్రలో కనిపించుచున్నది ఇప్పుడు సమీక్షకే మా కార్యాలయమునకుపచ్చిన గ్రంథము ఆంగ్లగ్రంథము సాయి జీవిత చరిత్రను, లీలలను, ఉపదేశములను సంగ్రహముగా, చక్కనిశైలిలో సింహావలోకనముచేయు పుస్తకము వేదాంతియు, సాయి భక్తబృందములో అగ్రగణ్యుడును అయిన శ్రీ బి వి నరసింహస్వామిగారి పీఠికలో అలరారుచున్నది ఈ సాధ్వీగాథమైన గురుభక్తికావ్యమో, సంపూర్ణమైన విషయపరిజ్ఞానముతో రచించిన ఈ గ్రంథము భక్తుల ఆదరణకు పాత్రమగునను టట్టి ఎండే మూయా లేగు

బర్మాషెల్ న్యూస్ (ఆంగ్లం)

బర్మాషెల్ కంపెనీవారి అజమాయిషీని ప్రకటించబడుచున్న త్రైమాసిక పత్రిక సంపాదకుడు కె యు మ్యాత్యూ, ప్రాప్తిస్థానం బర్మాషెల్ హౌస్, బెలార్ ఎస్టేట్, బొంబాయి ఈ పత్రిక బర్మాషెల్ కేంద్రకార్యాలయంవారి అధ్వర్యానికి మారిన తరువాత, ఆ సంచిక కంటే ఆ సంచిక ముచ్చటగా వుంటున్నది ఈ అక్టోబరు సంచిక ఎన్నో ఛాయాచిత్రాలతో నిండివుంది పత్రికలో కేవలం బర్మాషెల్ వ్యాపార సంగతులకు సెందిన విషయాలేకాక అనేక యితర విషయాలకు సంబంధించిన మంచి వ్యాసాలున్నయ్ 'హిమాలయ యాత్ర'— 'బ్రహ్మ ప్రాబెట్టు'— 'రత్నాల గని' ఇలాంటి మంచి వ్యాసాలున్నయ్ శ్రీ వర్మ ముఖ చిత్రంతో సంచిక అంతా అందంగావుంది

మాతృసేవ

దీపావళి ప్రత్యేక సంచిక: సంపాదకులు: శ్రీ నారా ప్రచురణ 25 ఎ పెంబుకాట్టీధి మద్రాసు-1 త్రివర్ణముఖ చిత్రంతో 84 పేజీలు వెల 0-10-0 ఈ సంచికలో శేషంధ్ర ప్రసిద్ధ వంద చాలామంది రచయితల కథలు వ్యాసాలు, యాభై పుస్తకాలు

దైవోపహతుడు

(7 వ పేజీ తరువాయి)

వెంకటేశం బడిలో ఉన్నాగు ఇంటిలో అలనిభార్య ఏరో పనిమీద ఉన్నది ఇంటిలో నే వాకిట్లో "అంబ గుడుకు ఒగదంబా పలుకు" కంబుకంఠి కామాక్షీ పలుకు" అంటూ దూబుడుక్కొనాడు ప్రత్యేకుమయ్యారు "పెయ్యి తీరలేదు పోయిరా అబ్బీ" అంటూ లోపలినుండి కేక వేసింది గృహిణి ఆ ఉదేమీ వినిపించుకోకుండా తన పాఠం వల్లె వేస్తూనే ఉన్నాడు

"ముఖ్యమైన ఒక సంగతి చెపుతా, బలే బలమైన యోచనదురుపామీ, ఇటు కూలాగా మీ సొత్తుందిబె బా! "దుబుడకీ, దుబుడక్, దుబుడక్" అని మొదలు పెట్టాడు

ఈ మాటలు వినిపించేటప్పటికి వెంకటేశంభార్య చక్కా బయటికివచ్చి "అబ్బీ-అయితే మా సొత్తు మళ్ళీ మాకే దొరుకుతుంబా"అని అడిగింది ఓతప్పకుండా దొరుకుతుందితిల్లీ వచ్చే ఈ రోజునాటికి రూ నీ సొత్తు మీ యింటికి నడిచొస్తదితల్లీ — అన్నాడు వాడు ఇంకా ఏవేవో ఆమెకున్న అనుమానాలనుగురించి ఆమె అడగడం, వాడేవో సమాధానాలు చెప్పడం జరిగింది మొత్తంమీద వాడిమీద మంచి నమ్మకం కుదిరిందామెకు లోనికిపోయి దోసెడు బియ్యం తెచ్చి వాడి జోలెలో పోసింది తమ సొత్తు దొరికితే, ఈసారి మళ్ళీ వాడు వచ్చినప్పుడు గొప్పగా బహుమానం చేస్తానని కూడా చెప్పింది కానీ వాడంతటితో పోకుండా "దరుకు ఒబువులు — అయ్యగారి కెనుటకు నానిందని ఏదైన ఒక పాతపేలిక పారేయండి సామీ మీ పేరు దేశదేశాలు తిరిగి సెప్పుకుంటా తల్లీ" అంటూ స్తోత్రం ప్రారంభించాడు

ఆమె లోనికిపోయి గుడ్డలపెట్టె తెరచి పాతగుడ్డల నన్నిటినీతీసి బయట వేసింది ఏదిచూచినా పనికివచ్చేదిగానే ఉంది అన్నిటికంటె అనుకున్న పాతచొక్కామాత్రంపూర్తిగా చిరిగిపోయి ఉంది అది తొడుక్కోడానికి బొత్తిగా ఉపయోగపడేట్టు లేదు దానిని తీసుకొనివచ్చి దుబుడుక్కవాని కిచ్చివేసింది

"మహాపెబువులుసల్లంగాయెయ్యేకు వరిదిలాల" అని ఆశీర్వదిస్తూ వెళ్లిపోయాడు

వెంకటేశం బడినుంచి వచ్చి స్నానం వగైరాలు ముంచుకొని భోజనానికి కూర్చున్నాడు అతనికి వడ్డించి ఆయన భోంచేస్తూఉంటే ఎదురుగా కూర్చొని "ఏమండోయ్, మన పైకం మళ్ళీ మనకు దొరుకుతుందని చెప్పారండీ" అన్నది అతని భార్య

ఎవరు?

ఎవరో చెప్పలేండి ఎవరైతేనేమి మనసొమ్ము మనకు రావడంప్రధానం

"అది సరేలే ఇంతకూ చెప్పిందేమో-అని"

"బుడుబుక్కలవాడు"

"వాడి మొహం బికారివెధవ వాడు చెప్పినటేవా అంతా జరగడం?"

"కాదండీ ఏదడిగినా నాడుఅరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లుచెప్పాడండీ"

"సరే యిక ఆపంగతి పోనిస్తూ"

"పాపం వాడు" ఏదైనా పాతగుడ్డ ఒక్కటి యివ్వవలే "అంటేనూ మీ పాత చొక్కా ఒక్కటుంటే యిచ్చేశాను

ఈమాట వినగంతోటే వెంకటేశం గుండెలో గుబుక్కుమన్నది అడిగాడు "ఏపాతచొక్కా"

మీసేనండీ పెట్టెలో అడుగున పడివేసి ఉన్నింది వెంకటేశానికి ముచ్చెమటలు గ్రమ్మినాయి నోటిమాట రాలేదు చివాలున లేచిపోయి పెట్టెలో చూచాడు. ఆమె చెప్పింది నిజమే ఆ పాతచొక్కా లేదు అతనికి శిరం దహించుకొని పోతూంది. తల గిర్రున తిరిగినట్లైంది ఒక్కసారిగా భార్యమీద పట్టరాని కోపంవచ్చింది "ఛఛ ఏమాముంచా, నా కొంపముంచావు పోదెలు, ప్రశ్నలు అడుగవద్దని నీకు లక్షమాట్లు చెప్పాను" అంటూ నోటికి వచ్చినమాటలు అరుస్తూ గభీ గభీమని తాను అలసి పోయేవరకు ఆమెను బుద్ధి చక్కా వీధిలోనికి వెళ్లిపోయాడు

తాను చేసిన తప్పేమిటో, పాతగుడ్డ పారవేస్తే కొంప ఎందుకు మునిగిపోయిందో ఆ యిల్లాలికి అర్థం కాని లేదు

కులు శ్రీ న్యాపతి రాఘవేంద్రరావు, ప్రచురణ క్యామలా ఎంటర్ప్రైజెస్, 28 హంటర్ రోడ్ మద్రాసు, వెల 0-4-0

రూపవాణి

దీపావళి ప్రత్యేకసంచిక: సంపాదకులు శ్రీ పి. సీతారామయ్య, రూపవాణి కార్యాలయం, 16 సుంకురామచెట్టివీధి మద్రాసు-1 వెల రు 1-0 0 అంజలీదేవి త్రివర్ణముఖ చిత్రంతో సంచిక చాలా ముచ్చటగావుంది ఈ సంచికలో సినిమారంగంలో స్వయంగా కృషి చేస్తూ, పేరులోవున్న కొందరి వ్యాసాలున్నయ్ —"ఈ తిమనటి" అంటే దీనిలో అంజలీదేవి నిర్వచించారు పరిశ్రమ నాశనానికి సంగనయితే కారకులని హెచ్ ఎం రెడ్డిగారంటున్నారు

'నాకళాపోషాలు తూలిపోయాయి' నాగయ్యగారు 'పాత సర్కాలలకంటే కొత్తవారే నయం' అని రేలంగి, సంగతులలంతో బోకర్లంటారు శ్రీ రంగరంగుల బొమ్మలతో ప్రారంభించి పుంగనూటి మీ గాక రు సంచికలో కొన్ని ప్రత్యేక వ్యాసాలతో [illegible] తెలుసుకుని సంతోషించటానికి అవకాశంగా వుంది.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

నవంబరు 2-వ తేదీ మొదలు నవంబరు 8 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి (తుల) కు జు డు (ధనుస్సు) బుధ శుక్రులు (వృశ్చికం) గురువు (మేషం) శని (కన్య) రాహువు (మకరం) చంద్రుడు (మేష, వృషభ, మిథున, కటకాల్లో)

రాశ్యంతర గ్రహయోగములు

4 గురు కుజ (నవ-పంచమం) గురు-శుక్ర (షడష్టకం), శుక్ర రాహు (త్రికోణ శం) రవి గురు (సమసప్తకం) శుక్ర శని (త్రికోణశం)

మార్కెటు మార్పులు

వెండి బంగారములు యిరువైపులా ఊగుచూ మందంలో యుంటవి మార్కెట్టును గమనించి యుండడం అవసరం వాటాలూ - ఇనుములూ - రీస్వర్లూ తగ్గినప్పుడంతా కొని స్వల్ప లాభంతో అమ్ముకొనిపొందడం మంచిది అవిశేలూ ఆముదాలూ వారాంతంలో కొనవచ్చు

శుభముహూర్తములు

7 వ తేదీ శుక్రవారంరాత్రి 1 గం॥ 46 ని॥ లకు సరియగు పునర్వసూ నక్షత్రయుక్త సింహలగ్నమున వివాహమునకు రమణీయం పథం

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో బుధ - శుక్రులు మాత్రమే అనుకూలురు 2 ఆత్మమిత్రులను కలుస్తారు 3, 4 ల్లో మనస్సు నిలకడగా యుండదు కుటుంబ పరిస్థితులు కొంత తొందర కగించవచ్చు ఆర్థికంగా అభివృద్ధి [illegible] కాలు కలుగుతవి 5, 6, 7 ల్లో ప్రథమంలో శ్రమకలిగినా యత్న కార్యాలు సాధించ కలుగుతారు పరిష్కారాలూ పెట్టుబడులూ నూతనయత్నం లాభకరంగా ముగుస్తవి వారాంతంలో శ్రమతోకూడిన ప్రయాణం కలుగుతుంది మిత్రులవల్ల మనస్సునకు నొప్పి కలుగుతుంది

వృషభం (కృత్తిక,2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి శుక్రులు కొంత అనుకూలురు పరిస్థితులు తృప్తికరంగా యుండే సూచనలు లేవు ఇరుగు పొరుగుతో మనస్తాపాలు పెరుగుతవి మిత్రులు అపార్థం చేసుకుంటారు ఆరోగ్యం గతవారంకన్నా మేలుగాయుంటుంది కాని వాహనాలవల్లగాని పడడంవల్ల కాని బాధ కలుగుతుంది ఒకానొక సమయంలో నిస్సహాయస్థితి ఏర్పడవచ్చు పెట్టుబడులూ స్పెక్యులేషన్ లాభించవు 2 ఆరోగ్యభంగం ఆకస్మికంగా రెలో మిత్రసహాయం ఇష్టగోష్ఠి 4, 5, 6 ల్లో కుటుంబంలో అసౌఖ్యం 7, 8 యత్నకార్య సఫలం వాణిజ్యలాభం.

మిథునం (మృగశిర 3, 4, పాదాలు ఆర్ద్ర) పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో బుధ గురువులు మాత్రమే అనుకూలురు మీగ ఎంత తొలగిపోతూయున్నా ఆపి ఆక్షేపణలతో విసిగించేవారిని గమనించియుండవలసియుంటుంది స్త్రీలవల్ల విసుకు కలుగుతుంది ఆగ్రహానికి గురికావల పరిస్థితులు కూడా కలుగవచ్చు కోపు కోదిగివ జబ్బులు ఏమీవుండవు కాని మానసికంగా కలిగిన తొందరవల్ల ఏదో అనారోగ్యం వున్నట్లు పందేహాలు కలుగుతవి 2 వ్యాపారలాభం 3, 4 అసౌఖ్యం అధికవ్యయం 5, 6, 7 మిత్రసహాయం ప్రయాణం

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో కుజ శని శుక్రులు కొంత అనుకూలురు అయినా సుఖంగా నిద్రపోగలరా త్రిట్లు స్వల్పం కారణాలు లేని ప్రయాణాలు జరుపుతారు ఆప్తులను గురించి కొంత ఆందోళన ఏర్పడుతుంది ఉద్యోగవృత్తుల్లో ఉత్సాహం యుండ